గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 27-05-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-05-27 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-05-28 | 2022-05-29 | 2022-05-30 | 2022-05-31 | 2022-06-01 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 8.0 | 0.0 | 12.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 37.1 | 37.4 | 37.2 | 37.4 | 37.6 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 25.6 | 26.2 | 26.3 | 26.5 | 26.4 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 65 | 63 | 64 | 60 | 62 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 56 | 52 | 50 | 48 | 46 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 4.0 | 5.0 | 5.0 | 4.0 | 5.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 250 | 240 | 240 | 230 | 270 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 6 | 5 | 6 | 5 | 7 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 37-38 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 25-27 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. పండు ఈగ నివారణగా ఫిరమోన్ ఎరలను (లేక) ఐ.ఐ.హెచ్.ఆర్. ఎరలను ఎకరాకు 8-10 చొప్పున భూమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

గత వారం కురిసిన వర్షాలకు తేమ వున్న చోట్ల రైతులు లోతు దుక్కులు చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం వరి నారు మడులు వేసుకునే రైతులు సరైన రకాలను ఎన్నుకొని కిలో విత్తనానికి 3 గ్రా. కార్బెండిజమ్ చొ.న. కలిపి విత్తనశుద్ధి చేసుకొని విత్తుకోవాలి. నారు మడి నుంచి నారు పీకే వారం రోజుల ముందు కార్బోఫ్యూరాన్ 3జి. గుళికలు 5 సెంట్ల నారు మడికి 850 గ్రా. చొ.న. కలిపి విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
| --- | --- |
| వేరుశనగ | • జూన్ లో వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు నారాయణి, ధరణి, కె-9, ఐ.సి.జి.వి.-9114 వంటి రకాలను, కొంత నీటి వసతి ఉన్న చోట్ల గ్రీష్మ, కె-6, ధీరజ్, నిత్యహరిత వంటి రకాలను ఎన్నుకొని మాంకోజెబ్ (లేక) టెబుకొనజోల్ 3 గ్రా./కేజి విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. • జూన్ లో విత్తే రైతులు తప్పనిసరిగా చదరపు మీటరుకు 33 మొక్కలు పడేలా విత్తుకోవాలి. • రక్షక పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న గాని సజ్జ గని విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు. |
| చెరుకుగడ | • ప్రస్తుతం చెరకు పంటలో పీక పురుగు ఆశించి నష్టపరిచేందుకు అనువుగా వుంది. నివారణగా పంట నీటి ఎద్దడికి గురి కాకుండా క్రమబద్ధమైన నీటి తడులు ఇవ్వాలి. మొవ్వ చనిపోయిన మొక్కలనుండి మొవ్వును పీకి తగులబెట్టాలి. లార్వాల నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మీ.లీ. / లీ. నీటికి చొప్పున కలిపి పంటపై నాటిన 4, 6 మరియు 9 వారాలలో మొవ్వంతా బాగా తడిచేలా పిచికారీ చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
| --- | --- |
| మావిడి | • ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. నివారణగా ఫిరమోన్ ఎరలను ఎకరాకు 8-10 చొప్పున భూమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి. |
| వంకాయలు | • వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |